PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 84 | 09 గురువారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సమావేశం

కుప్పంలో ఫుట్‌వేర్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమకు ఓకే



అమరావతి,జూలై8ప్రజా సీమ ప్రతినిధి

దక్షిణ కొరియా బుసాన్‌లో హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ...మిగతా 2 లో...

## మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు

వారికి జగన్ వత్తాసు పలకడం మరీ దారుణం

మండిపడ్డ మంత్రులు అనం, సత్యకుమార్ యాదవ్



అమరావతి,జూలై8ప్రజా సీమ ప్రతినిధి

భారతీయులు, హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిని జగన్ సమర్థించడం, చిచ్చు పెట్టేలా చేయడం దారుణమని ఏపి మంత్రులు తీవ్రంగా మండిపడ్డారు. ...మిగతా 2 లో...

## నిరంజన్ మృతి వార్తతో ఖిన్నుడైన పవన్

ఎక్స్ వేదికగా సంతాపం తెలిపిన డిప్యూటీ సిఎం

అమరావతి,జూలై8ప్రజా సీమ ప్రతినిధి



హనుమకొండకు చెందిన తన అభిమాని నిరంజన్ మృతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది' అంటూ పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి ఆత్మకు శాంతి



## పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి..!

- ఇరాన్, అమెరికాల మధ్య పరస్పర దాడులు
- అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు
- బహ్రెయిన్, కువైట్‌లపై దాడులు

టెహ్రాన్,జులై8ప్రజా సీమ ప్రతినిధి

పశ్చిమాసియాలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడులపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్.. ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. బహ్రెయిన్, కువైట్‌లో అమెరికాకు చెందిన 85 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు ప్రయోగించింది. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా.. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. దీనిపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ఉల్లంఘించిందని ఆరోపించింది. ...మిగతా 2 లో...

## తప్పుడు కూతలు కూసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి

జోసెఫ్ రావణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ విజయసాయి

అమరావతి,జూలై8ప్రజా సీమ ప్రతినిధి

జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు మూలాలు ఎక్కడ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. .మిగతా 2 లో...

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు
- ఏకంగా 1,677.12 పాయింట్లు పతనం
- దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి

ముంబైజులై 8,జూలై8ప్రజా సీమ ప్రతినిధి

పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో వ్యక్తమైన ఆందోళనల సెగ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారత సూచీలను భారీ నష్టాల్లోకి నెట్టింది. ఉదయం నుంచి ఒడిదుడుకులతో సాగిన మార్కెట్లు, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి గురై మరింతగా కుప్పకూలాయి. మార్కెట్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1,677.12 పాయింట్లు పతనమై 76,503.60 వద్ద స్థిరపడింది. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ-50 సైతం 516.65 పాయింట్లు నష్టపోయి 23,882.05 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 77,816.45 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,259.55 పాయింట్ల వద్ద లాభనష్టాల మధ్య సాధారణంగానే ప్రారంభమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 77,851.18 వద్ద, నిఫ్టీ 24,300.00 వద్ద ఈరోజు గరిష్ఠాలను తాకాయి. అయితే మధ్యాహ్నం 1:00 గంట దాటిన తర్వాత పశ్చిమాసియా నుంచి వచ్చిన ప్రతికూల వార్తలతో మార్కెట్లు నిలువునా కుప్పకూలాయి. ...మిగతా 2 లో...

# గల్లంతయిన మత్స్యకార కుటుంబాలకు భరోసా

పదిలక్షల చొప్పున పరిహారం అందించిన మంత్రి కొల్లు

గల్లంతయిన వారి జాడ తెలియక కుటుంబాల్లో విషాదం



విశాఖపట్నం,జూలై8ప్రజా సీమ ప్రతినిధి

విశాఖ సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించింది. తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికీ రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇచ్చింది. బుధవారం మృతుల కుటుంబాలకు మంత్రి కొల్లు రవీంద్ర చెక్కులను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఐదు లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఐదు లక్షలను అందజేశారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.10 లక్షలు మత్స్యకారుల కుటుంబాలకు అందించి నట్లు మంత్రి చెప్పారు. ...మిగతా 2 లో...



# ఎపిలో హాస్టల్,గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

సంక్షేమ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు నిర్ణయం

అమరావతి,జూలై8ప్రజా సీమ ప్రతినిధి

హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ శాఖల మంత్రులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఛార్జీలపై 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని సీఎం పేర్కొన్నారు. ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.500 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హాస్టళ్లు, గురుకులాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించవచ్చని తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు సొంతిళ్లు మాదిరిగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.




ఈ నెల 11న కోటలో సర్

జాతర ఏర్పాట్లు ముమ్మరం

కోట మండల తహసీల్దార్ జయ జయ రావు పిలుపు

జులై 14 తేదీ వరకే సర్ సర్వే

ఓటర్ల జాబితాను పారదర్శకం చేసేందుకు ఇంటింటి సర్వే జరుగుతోంది

మరణించిన, వలస వెళ్లిన ఓట్లను తొలగించి కొత్త వారిని చేరుస్తున్నారు

బీఎల్‌ఓలు ఇంటికి వచ్చి వివరాలు, పత్రాలు సేకరిస్తారు

అవసరమైన ఫారాలు నింపి, డిజిటల్ పద్ధతులలోనూ

సరి చేసుకోవచ్చు

సర్ సర్వే లో మిస్ అయితే ఓటు, రేషన్ కార్డు రద్దు

కోట పట్టణ ప్రజల కోసం జులై

11 వ తేదీ కోటలోని పంచాయతీ కార్యాలయం ఎదుట1వ సచివాలయంలో సర్ కార్యక్రమం

సర్ అప్లికేషన్ లు పూర్తి చేయడం, కొత్త ఓటర్లు నమోదు, చేర్పులు, మార్పులు చేయబడును

జులై 14 వరకు చివరి అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోండి

- తహసీల్దార్ జయ జయ రావు



ప్రజా సీమ ప్రతినిధి - కోట

భారత్ ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా మార్చడానికి ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ - 2026 కార్యక్రమాన్ని చేపట్టింది. ...మిగతా 2 లో...

ప్రజాసీమ

# ఈ నెల 11న కోటలో సర్ జాతర.. ఏర్పాట్లు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ అత్యంత కీలకంగా మారింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఇంతటి భారీ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను వెరిఫై చేస్తున్నారు. ఓటర్ల జాబితాలో పేరు ఉండి, మరణించిన వారు, లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, డూప్లికేట్ ఓట్లను ఏరివేయడం ద్వారా ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడమే దీని లక్ష్యం. 18ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను గుర్తించి వారిని జాబితాలో చేర్చడం కూడా ఇందులో భాగమే.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మీ నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారులు మీ ఇంటికి వచ్చే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా అధికారులు కనీసం రెండు మూడు సార్లు మీ ఇంటిని సందర్శించే అవకాశం ఉంది. సమయం వృథా కాకుండా ఉండాలంటే ముందుగానే సమాచారాన్ని సిద్ధం చేసుకోవడం మంచిది.

### బిఎల్వో ఇంటికి వచ్చినప్పుడు ఏం అడుగుతారు?

మీ ఇంటికి వచ్చే బిఎల్వో ప్రధానంగా ఓటరు కార్డు నంబర్, కుటుంబ సభ్యుల సంఖ్యను అడుగుతారు. కుటుంబంలో ఎవరికైనా త్వరలో 18 ఏళ్లు నిండబోతున్నాయా అన్న వివరాలు కూడా వారు సేకరిస్తారు. వివాహం వల్ల లేదా ఉద్యోగం వల్ల ఎవరైనా ఇల్లు మారారా..లేదా మరణించారా అన్న సమాచారం అడుగుతారు. గత రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని గురించి సరి చేయడానికి వారు మీకు సహకరిస్తారు. మీ పాత వివరాలు అంటే 2002 - 2004 ఓటర్ లిస్ట్‌లో మీ పేరు ఉందా అనే అంశాన్ని కూడా వారు తనిఖీ చేయవచ్చు.

### ఏయే డాక్యుమెంట్స్ అవసరం

సర్వే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కొన్ని పత్రాలు సిద్ధం చేసుకోవాలి. ఇంటిలోని అందరు ఓటర్ల ఒరిజినల్‌కార్డులు లేదా కలర్ జిరాక్స్ కాపీలు సిద్ధం చేసుకోవాలి. దీని కోసం బర్త్ సర్టిఫికెట్ పదో తరగతి మెమో, పాస్‌పోర్ట్ లేదా పాన్ కార్డు సమర్పించవచ్చు. కరెంట్ బిల్లు, వాటర్ బిల్లు, గ్యాస్ రశీదు లేదా బ్యాంక్ పాస్‌బుక్ ఉపయోగించవచ్చు. ఆదార్ కార్డును కేవలం గుర్తింపు కార్డుగా మాత్రమే అంగీకరిస్తారు. దానిని డిబివో గా లేదా అడ్రెస్ ప్రూఫ్‌గా తీసుకోరు.

### ఏ పామ్‌లు నింపాలి

లిబిఎల్వో మీ ఇంటికి వచ్చినప్పుడు ఒక ఎన్యుమరేషన్ఫామ్ ఇస్తారు. అందులో అడిగిన వివరాలు తప్పుల్లేకుండా ఫిల్ చేయాలి. మీకు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే ఫామ్ - 6 నింపాలి. మీ ఓటరు కార్డులో పేరు, వయసు, లేదా ఫోటో వంటి తప్పులు సరి చేయడానికి ఫామ్ - 8 నింపాలి. ఎవరైనా చనిపోయినా..డూప్లికేట్ ఓటును




తొలగించాలన్నా ఫామ్ - 7ను సమర్పించాలి. ఈ ఫారాలను నింపేటప్పుడు కేవలం క్యాపిటల్ లెటర్స్ మాత్రమే వాడాలి. పేరు మీ టెన్త్‌క్లాస్ మెమో లేదా ఆధార్‌లో ఉన్న విధంగానే కచ్చితంగా ఉండేలా చూసుకోండి.

### డిజిటల్ వెసులుబాటు

మీరు ఆఫ్‌లైన్‌లో వెయిట్ చేయకూడదనుకుంటే నేరుగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ జశీవతీ.వ౬ఱ.న్రశీజ.ఱఅద్వారా కూడా సర్వే పూర్తి చేయవచ్చు. లేదా జుజ×/ఎశీవతీ ఎవశ్రీజూశ్రీఅవ ౹జూజూ ద్వారా మొబైల్‌లోనే మీ వివరాలను వెరిఫై చేసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్ 1950కు కాల్ చేసి సహాయం పొందవచ్చు.

### కోట ప్రజల కోసం జులై 11న కోటలో సర్ జాతర

ఏపీలో జూన్ 15న సర్ ప్రక్రియ ప్రారంభమైంది. జులై 14 తేదీ చివరి రోజు కోట పట్టణం అంతటా ప్రతీ ఇంటికి సర్ అప్లికేషన్ లు ఇవ్వడం జరిగింది. ఇంకా పంపిణి చేయాల్సిన అప్లికేషన్ లు వందల్లో ఉన్నాయి. పేర్లు గుర్తించలేక బిఎల్ఓ లు, అధికారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అప్లికేషన్ ల్లో వివరాలు పూర్తి చేయలేని పరిస్థితుల్లో బిఎల్ఓ లు ఉన్నారు. దింతో ముగింపు సమయం దగ్గర పడుతున్న తరుణంలో తహసీల్దార్ జయ జయ రావు జులై 11వ తేది కోట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సచివాలయం వద్ద సర్ జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ప్రజలు పాల్గొన్నీ సర్ అప్లికేషన్ లు పూర్తి చేసుకోవాలి, కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలి, డబుల్ ఎంట్రీలు తొలగింపు, గ్రామంలో లేనివారి ఓట్లు తొలగింపు, ఇలా అన్నీ రకాల సేవలు పొందెందుకు అవకాశం కల్పిస్తున్నారు. సర్ లో మిస్ అయితే రేషన్, ఓటర్ కార్డు గల్లంతు కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జయ జయ రావు పిలుపునిచ్చారు...

# పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి..!

మొదటిపేజీ తరువాయి

దీనికి తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని, అందుకే ఈ తాజా ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించింది. బహ్రెయిన్ లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్ సహా అగ్రరాజ్యానికి చెందిన 85 కీలక మిలిటరీ స్థావరాలను టా÷-గ్గ్÷ట్ చేసినట్లు పేర్కొంది. వాటిపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ-9ను కూల్చినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు జరుగుతోన్న వేళ ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం గమనార్హం. దీనిపై ఐఆర్‌జీసీ స్పందిస్తూ.. తమ చారిత్రక కార్యక్రమాన్ని మరుగున పడేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టింది. తాజా దాడులపై ఇరాన్ స్పీకర్ ఘాలిబఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వేధింపులు, బెదిరింపుల శకం ముగిసింది. ఇక మేం తలొగ్గబోం. అమెరికా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఆ దేశం ఎంత ఒత్తిడి చేసినా.. టెహ్రాన్ లొంగిపోదని రాసుకొచ్చారు. ఇరాన్‌పై ఈసారి అతిపెద్ద దాడి జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాదాపు 80కి పైగా లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసినట్లు తెలిపింది. టెహ్రాన్ కమాండ్, కంట్రోల్ నెట్‌వర్క్‌లు, కోస్టల్ రాడార్ సైట్లు, యాంటీ షిప్ మిసైల్ సామర్థ్యాలు, గగనతల రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీకి చెందిన 60 చిన్న బోట్లు ధ్వంసమైనట్లు వెల్లడించింది. కాగా.. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సదస్సు కోసం తుర్కియేలో ఉన్నారు. అక్కడి నుంచే ఇరాన్‌పై తాజా దాడులకు ఆయన ఆదేశాలిచ్చినట్లు సమాచారం. మొత్తంగా అమెరికా,ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేసింది. హర్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే ఇరాన్ సైనిక స్థావరాలు, నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపై విరుచుకుపడింది. ఈమేరకు యుఎస్ సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ మూల్యం చెల్లించుకునేలా.. అమెరికా దళాలు ఈ దాడులు చేపట్టాయని పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, క్షిపణి నిల్వలు, డ్రోన్‌ల ప్రయోగ స్థావరాలను తమ సేనలు లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపైనా దాడులు చేసినట్లు చెప్పారు. ఖేష్మ్, బందర్ అబ్బాస్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ దాడులకు ముందే చమురు విక్రయాలకు సంబంధించి ఇరాన్ లైసెన్స్‌ను అమెరికా రద్దు చేసింది. హర్మూజ్‌లో ఇరాన్ చర్యలు ఆమోదయోగ్యం కావని, అందుకే లైసెన్స్‌ను రద్దు చేసినట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ చర్యను ఇరాన్ విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇది తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దీని పర్యవసానాలకు అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పింది. ఇకపోతే బహ్రెయిన్, కువైట్‌పై బుధవారం ఇరాన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లో మిస్సైల్ అలర్ట్ సైరన్ మోగించారు. ఇరాన్‌పై మంగళవారం అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో.. కౌంటర్‌గా ఇరాన్ అటాక్ చేసింది. అలర్ట్ సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని బహ్రెయిన్ ప్రకటన చేసింది. బహ్రెయిన్‌లో కానీ, కువైట్‌లో కానీ డ్యామేజ్ అయినట్లు ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. తాజాగా హోర్మూజ్ జలసంధిలో మూడు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడి చేసింది. ఆ దాడులకు బదులుగా శక్తివంతమైన రీతిలో అమెరికా ప్రతిదాడి చేసింది. సుమారు 80 టార్గెట్లను ధ్వంసం చేశామని, దీంట్లో ఐఆర్జీసీకి చెందిన 60 బోట్లు ఉన్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొన్నది. ఖాసిమ్ దీవి, బందర్ అబ్బాస్, సిరిక్ ప్రాంతాలపై దాడులు జరిగినట్లు ఇరానీ మీడియా తెలిపింది. స్థానిక ప్రజలు గాయపడినట్లు తెలిసింది. అయితే హోర్మూజ్‌లో మూడు ట్యాంకర్లపై దాడికి తామే బాధ్యులమని ఇరాన్ ఇప్పటి వరకు ప్రకటించలేదు.

మొదటిపేజీ తరువాయి

## నిరంజన్ మృతి వార్తతో ఖిన్నుడైన పవన్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపన డిప్యూటి సిఎం

అలాగే నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ తీరని విషాదాన్ని భరించే శక్తిని వారికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించానని అన్నారు. కాగా, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ కోరిక మేరకు గత నెల 17న పవన్ కల్యాణ్ హనుమకొండలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం అర్ధరాత్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిరంజన్ తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద ఘటనపై పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. చిన్నారితో గడిపిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

మొదటిపేజీ తరువాయి

# తప్పుడు కూతలు కూసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి

అమరావతి,జూలై8ప్రజా సీమ ప్రతినిధి

జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు మూలాలు ఎక్కడ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తప్పుగా మాట్లాడినవారికి చట్టం, సమాజం బుద్ధి చెప్పాలని విజయసాయి రెడ్డి హెచ్చరించారు. అలాంటివారికి యావజ్జీవం లేదా ఉరిశిక్ష వేసినా తప్పులేదని విజయసాయి రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అభ్యంతర వ్యాఖ్యలతో దాడి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. మతం మారిన కొన్ని కులాల్లోని కుటుంబాలు.. హిందుత్వంపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌ను వైసీపీ సమర్థించడ మంటే.. దేశంపై చేస్తున్న దాడిగానే పరిగణించాలని అన్నారు. దేశద్రోహ కుట్రలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని విజయసాయి రెడ్డి సూచించారు.

మొదటిపేజీ తరువాయి

## గల్లంతయిన మత్స్యకార కుటుంబాలకు భరోసా

గత ప్రభుత్వ హయాంలో కూడా మత్స్యకారులకు ఇవ్వాల్సిన 63 క్లెయిమ్స్ పెండింగ్‌లో పెట్టారన్నారు. రూ.3.15 కోట్లను కూడా ఈరోజు క్లియర్ చేశామన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. గల్లంతైన మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్‌లతో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతుందని మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు. మరోవైపు మంత్రి రాకను మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నిరసించాయి. తమవారిని రక్షించకుండా ఎందుకు వచ్చారని నిలదీశారు. ఇకపోతే సముద్ర జలాల్లో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు చెందిన మహిళలను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. చేపలరేవులోని బోటు ఆపరేటర్ల సంఘం కార్యాలయంలో తమ వారి రాక కోసం ఆత్రుతగా ఎదురుచూస్తూనే ఉన్నారు. బోటు యజమాని కారి చిన్న సురక్షితంగా బయటకు వచ్చి తన కళ్ల ఎదుటే సహచరులు మునిగిపోయారని చెప్పడంతో వారిలో ఆందోళన మరింత తీవ్రమైంది. ఇంటి పెద్దల జాడ తెలియకపోవడంతో పిల్లలతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలంటూ హృదయవిదారకంగా రోదిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఒకానొక దశలో 76,259.03 పాయింట్ల కనిష్టానికి, నిఫ్టీ 23,805.20 పాయింట్ల కనిష్టానికి పడిపోయి ఇన్వెస్టర్లలో వణుకు పుట్టించాయి. అమెరికా-ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడుల నేపథ్యంలో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొనడం ప్రపంచవ్యాప్త మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయాలతో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇది భారత్ లాంటి దిగుమతులపై ఆధారపడే దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమైంది. మార్కెట్లలో అనిశ్చితి నెలకొనడంతో విదేశీ, స్వదేశీ ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోకుండా షేర్లను విక్రయించి నగదును సురక్షితమైన బంగారం వైపు మళ్లించేందుకు మొగ్గు చూపారు. బుధవారం ముగిసిన ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్, మెటల్, రియల్ ఎస్టేట్ రంగాల షేర్లు భారీగా నష్టపోయాయి. మార్కెట్లు ఒకే రోజు ఈ స్థాయిలో పతనం కావడంతో ఇన్వెస్టర్ల దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద కరిగిపోయింది.

## గూడలి మాజీ సర్పంచ్ ఆశం జనార్దన్ రావు కుటుంబాని పరామర్శించిన - కొడవలూరు ధనుంజయ రెడ్డి

ప్రజా సీమ ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం గూడలి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ ఆశం.జనార్దన్ రావు తల్లి ఇటీవల కాలం మరణించిన విషయం తెలుసుకొని బుధవారం రోజున వారి నివాసనికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొడవలూరు.ధనుంజయ రెడ్డికి ఆశం.జనార్దన్ రావు కుటుంబానికి మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వీరితో పాటు పల్లెమల్లు విజయసారధి రెడ్డి, కోటారెడ్డి కాటికాల.సత్యనారాయణ కటికలా.రవి తదితరులు ఉన్నారు.





## బివైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా లాయర్ ఆశోక్ కాంబ్లే జన్మదిన వేడుకలు

ప్రజా సీమ ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం లయెర్ ఆశోక్ కాంబ్లే నివాసం వద్దా బివైఫ్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అశోక్ కాంబ్లే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు బివైఎఫ్ నాయకులు, సభ్యులు, అభిమానులు పాల్గొని అశోక్ కాంబ్లే సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడుతూ..ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా.. పాల్గొన్న వారందరూ ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. చివరగా నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన యూత్ ఫోర్స్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు...



మొదటిపేజీ తరువాయి

## దక్షణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

ఏపీలో హ్యోసంగ్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆహ్వానం పలికారు. కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపోనెంట్ , మెటీరియల్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు. ఏపీలో నెక్స్ట్‌జెన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్అండ్‌డీ, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కుప్పం కేంద్రంగా దక్షిణ భారత సమగ్ర ఫుట్‌వేర్ తయారీ క్లస్టర్‌కు ప్రతిపాదన చేశారు. తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఏపీలో టైర్-1, టైర్-2 వెండర్లతో సప్లయర్ మీట్ నిర్వహించాలని హ్యోసంగ్‌కు ఆహ్వానం పలికారు. కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్ - లెదర్ ఫుట్‌వేర్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు హ్యోసంగ్ ప్రతినిధులు తెలిపారు. ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూల తయారీ లక్ష్యంగా హ్యోసంగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని ప్రతినిధులు వివరించారు.

మొదటిపేజీ తరువాయి

# మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

రాజకీయంగా ఉపయోగించుకునేందుకు ఇలాంటి నీచానికి దిగజారుతారా అని ప్రశ్నించారు. ఇలాంటి వారిని గొడ్డలి పార్టీ సమర్థించడం భారత రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ రాజ్యాంగానికి పెడర్థాలు తీసి ప్రజల మనోభవాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. సమాజాన్ని తమవైపు తిప్పుకోవడానికి మత విద్వేషాలు రెచ్చగొడతారా అని మంత్రి ఆనం ప్రశ్నించారు. ఒక వ్యక్తి రావణ్ పేరుతో హిందువుల మనోభవాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తూ పీఠాధిపతులను కూడా విమర్శించే స్థాయికి జగన్ అండ్ కో వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుకున్నారా? అని ప్రశ్నించారు. సామాన్యుల మనుగడను దెబ్బతీసే ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 19(1ఏ) భావస్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ కల్పించినట్లే... మత విశ్వాసాలను, స్వేచ్ఛను పరిరక్షించే హక్కులను రాజ్యాంగం కల్పించిందని మంత్రి ఆనం తెలిపారు. రాజ్యాంగం ఇవ్వని భావ ప్రకటన స్వేచ్ఛ తమకుందని చెప్పుకుంటూ అనేక వర్గాలను, మతాలను వేరు చేయాలని జోసఫ్ రావణ్ అనే వ్యక్తి ద్వారా జగనే చేయిస్తున్నారని ఆరోపించారు. మతాలను అగౌరవపరచమని ఏ రాజ్యాంగం చెప్పిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై చట్టాలు తన పని తాను చేసుకోవాల్సి ఉందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కులమత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు.

ప్రజాసీమ

## వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

పులివెందుల (ప్రజా సీమ)

కడప జిల్లా పులివెందుల పర్యటన నిమిత్తం విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, వైసిపి పార్టీ అధ్యక్షులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని పులివెందులలో ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, అందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి సర్ కార్యక్రమం గురించి ఆయన అడగడం జరిగిందని ఈ సర్ కార్యక్రమం అనేది పారదర్శకంగా జరుగుతుందని, మన పార్టీకి సంబంధించిన బిఎల్ఎలు అన్ని వార్డులకు తిరుగుతూ ఓటర్లకు సర్ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తున్నారని, వీళ్లకు కూడా నా తరపున నుంచి మన బిఎల్ఏ లకు ఏవైనా తెలియని పరిస్థితి ఏర్పడితే అక్కడికి వెళ్లి వారి సమస్యను పరిష్కరించి ఏ ఒక్క ఓటు గల్లంతు కాకుండా ప్రతి ఓటుని ఓటరుకు నమోదయ్య విధంగా సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలియజేయడంతో ఆనందం వ్యక్తం చేసి, అభినందించడం జరిగిందన్నారు.





## టిడిపి బలోపేతానికి కలిసి కృషి చేద్దాం

**టిడిపి యూనిట్ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ,అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు .**

రాజంపేట(ప్రజా సీమ)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం సంక్షేమం – అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.బుధవారం నాడు రాజంపేట పట్టణం నారపరెడ్డి పల్లె మరియు నందలూరు పార్టీ కార్యాలయం నందు నందు యూనిట్ పరిధిలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయగా నియోజకవర్గ అబ్జర్వర్ భీమినేని చిట్టిబాబు తో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్‌లో పార్టీని మరింత పటిష్టం చేయడంతోపాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హుడైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయాల కార్యకర్తల కృషి చేయాలని చమర్తి తెలియజేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలని క్యాడర్ కి దిశా నిర్దేశం జగన్ మోహన్ రాజు చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట , నందలూరు పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# సాఫ్ట్ బాల్ క్రీడకు పూర్వ వైభవం





ఏపీ బ్యూరో, (ప్రజా సీమ)

సాఫ్ట్ బాల్ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావాలని, గ్రామ గ్రామాన సాఫ్ట్ బాల్ క్రీడాకారులను తయారు చేసేలా జిల్లా అసోసియేషన్లు పనిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్య క్షులు కూన రవికుమార్ సూచిం చారు. బుధవారం విజయవాడలో రాష్ట్ర అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి కూన రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ క్రీడా అనేది అందరికీ తెలిసిన ఆట కాదని, ఒక క్రీడ గొప్పగా అందరికీ తెలియాలంటే గ్రామస్థాయి నుండే ఆ క్రీడపై క్రీడాకారులు మక్కువ పెంచుకునేలా చర్యలు చేపట్టాలని, అందుకోసం ప్రతి జిల్లా అసోసియేషన్ ప్రత్యే కంగా గ్రామ స్థాయి నుండి సాఫ్ట్బాల్ క్రీడను పరిచయం చేస్తూ మంచి క్రీడాకారులను గుర్తించి, ఎంపిక చేసి జిల్లాస్థాయిలో చోటు కల్పించి, రాష్ట్రస్థాయి పోటీలకు పంపించాలని, నాణ్యమైన క్రీడాకారులు గొప్పగా రాణించినప్పుడే సాఫ్ట్ బాల్ క్రీడకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలియజేశారు. సాఫ్ట్ బాల్ క్రీడ చూడడానికి క్రికెట్ మాదిరిగా ఉన్న చాలామందికి ఈ క్రీడ గురించి తెలియదని, అందుకే ప్రతి ఒక్కరికి తెలిసేలా సాఫ్ట్ బాల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందుకు ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని, తాను ఎల్లప్పుడూ క్రీడాకారుల శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గొప్ప క్రీడాకారులను తయారు చేసేందుకు సంపూర్ణ మద్దతు అందిస్తానని ఆయన తెలియజేశారు.

### రాబోవు రోజుల్లో సాఫ్ట్ బాల్ రాష్ట్రంలో ముందుంటుంది,,

రాబోవు రోజుల్లో సాఫ్ట్ బాల్ క్రీడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని క్రీడల కంటే గొప్పగా, మంచి మంచి టోర్నమెంట్ లతో గొప్ప స్థానంలో ఉంటుందని, అందుకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ సాఫ్ట బాల్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసరావు తెలియజేశారు. శ్రీకాకుళం క్రీడలకు పుట్టినిల్లు అని, అందుకే సాఫ్ట్ బాల్ కు సంబంధించి ఎటువంటి సహకారం కావాలన్నా, క్రీడా కారులకు, అఫీషియల్స్ కు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని, శ్రీకాకుళం జిల్లా ముద్దుబిడ్డ అయినా కూన రవి కుమార్ లాంటి గొప్ప నాయకులే ఈ క్రీడకు భవిష్యత్తు కల్పించేందుకు ముంద డుగు వేస్తుంటే ఆయన అడుగుజాడల్లో అందరం కలిసి సాఫ్ట బాల్ కు మరింత గౌరవం వచ్చేలా కృషి చేద్దామని తెలియజేశారు.

### కూన రవికుమార్ కు రుణపడి ఉంటాం;

**జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు**

సాఫ్ట్ బాల్ క్రీడకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అండగా నిలుస్తూ ఎంతోమంది క్రీడాకారుల జీవితాలకు మంచి రోజులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కూన రవికుమార్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని సాఫ్ట బాల్ అసోసియేషన్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. క్రేజ్ ఉన్న గేమును ఎవరైనా ముందుకు తీసుకు వెళ్తారని అయితే చాలామందికి అవగాహన లేని సాఫ్ట్బాల్ లాంటి గేమ్ రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలబెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి గ్రామస్థాయి నుండి సాఫ్ట బాల్ కు సంబంధించి క్రీడా కారులను తయారు చేసేలా చర్యలు చేపడుతున్న రవికుమార్ లాంటి వారికి ప్రతి జిల్లా నుండి తప్పనిసరిగా పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని, భవిష్యత్తులో సాఫ్ట్ బాల్ క్రీడకు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలబడుతుందని వారు తెలియజేశారు. తప్పనిసరిగా అటు క్రీడకు ఇటు నడిపిస్తున్న నాయకులకు ఎటువంటి మార్చులేకుండా స్వచ్ఛమైన క్రీడాకారులను తయారుచేసి రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ గౌరవాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తామని వారు తెలియజేశారు.

**ప్రతిభ క్రీడాకారులకు అడ్డాగా సాఫ్ట్ బాల్ మారాలి,, మారుమూల ప్రాంతాలలో కూడా ఈ క్రీడను పరిచయం చేయాలి,, ప్రతి ఒక్కరూ సాఫ్ట్ బాల్ అభివృద్ధికి కృషి చేయాలి,, రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు కూన రవికుమార్,**

### సమావేశంలో ప్రధాన ఎజెండాలు;

1. 2026- 27 సంవత్సరానికి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ రాష్ట్ర స్థాయి పోటీలు చిత్తూరులోనూ, జూనియర్ మెన్ అండ్ ఉమెన్ రాష్ట్ర స్థాయి పోటీలు బొబ్బిలి లోనూ, సబ్ జూనియర్ మెన్ అండ్ ఉమెన్ రాష్ట్ర స్థాయి పోటీలు పుల్లంపేటలో నిర్వహించేందుకు ఆమోదం తెలిపారు.
2. కొత్తగా సత్య సాయి, బాపట్ల, అనకాపల్లి జిల్లాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ లు ఏర్పాటుకు ఆమోదం.
3. ఆగస్టు 8, 9వ తేదీల్లో శ్రీకాకుళంలో అఫీషియల్ క్లినిక్ ను ఏర్పాటు చేసేందుకు ఆమోదం.
4. ప్రతి టోర్నమెంట్ కు ముందు ఎలిజిబిలిటీ ఫార్మ్ ఒకరోజు ముందుగానే అందజేయాలని, ఆన్లైన్ పద్ధతి ద్వారా క్రీడా కారుల సమాచారాన్ని చేర వేయాలని సూచన.
5. అఫీషియల్సుకు తప్పని సరిగా గౌరవ వేతనం అందిం చేందుకు ఆమోదం.

ఇలా సర్వసభ్య సమావేశంలో చర్చించుకున్న అన్ని అంశాలను ప్రతి జిల్లా అసోసియేషన్ తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర సాఫ్ట బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు సూచించారు. మొత్తానికి రాష్ట్రస్థాయిలో సాఫ్ట్ బాల్ క్రీడా అభివృద్ధి కోసం అనేక సూచనలు సలహాలు అందిస్తూ భవిష్యత్తులో ఒక ప్రత్యేక ప్రణాళికతో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా సాఫ్ట్ బాల్ క్రీడను ముందుకు తీసుకువెళ్లేందుకు చర్చించారు.









ప్రజాసీమ

# ప్రజల అభిమానాన్ని చూరగొన్న నేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ప్రశంసలు - కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి**



**మదనపల్లె (ప్రజా సీమ) :**

కాంగ్రెస్ పార్టీ పాలనలో అధిష్టానం అందించిన సంపూర్ణ మద్దతుతో ఎపి రాజకీయాల్లో సంక్షేమ,అభివృద్ధి పథకాల అమలుకు కేంద్ర బిందువుగా దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి (వైఎస్ఆర్) నిలిచారని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కొనియాడారు.స్వర్గీయ వైఎస్.రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు అన్నమయ్య జిల్లా మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్.రెడ్డి సాహెబ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రుల చరిత్రలో చిరస్థాయిగా నిలిచి,ప్రజా నేతగా వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో నిలచిపోయారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన సంపూర్ణ మద్దతు,నిధుల కేటాయింపు,సంక్షేమ పథకాల అమలుకు ఇచ్చిన ప్రోత్సాహంతో దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద,మధ్యతరగతి,అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయన్నారు.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన కీలక సంక్షేమ పథకాలు నాటి కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రారంభమై,నేటికీ వివిధ రూపాల్లో కొనసాగుతున్నాయని వివరించారు.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని,అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడేందుకు 108 వ్యవస్థను అత్యంత సమర్థవంతంగా తీసుకువచ్చారని,మారుమూల గ్రామాలకు వైద్య సేవలను చేరువ చేసిందని వెల్లడించారు.పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించా లనే లక్ష్యంతో ఫీజు రీఎంబర్స్మెంట్ పథకం ద్వారా పూర్తి ట్యూషన్ ఫీజులను ప్రభుత్వమే భరించేలా చేసిన చారిత్రక నిర్ణయం అన్నారు.రైతుల వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్తును నిరంత రాయంగా అందించే విధానానికి శ్రీకారం చుట్టారని,రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేసి,బీడు భూములకు నీరందించే హంద్రీ – నీవా కాలువ నిర్మాణం,రైతు రుణ మాఫీ ఇలా రైతాంగానికి ఎంతో మేలు చేశారన్నారు.గ్రామీణ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు డ్వాక్రా గ్రూపులకు పావలా వడ్డీకే రుణాలు,సొంతిల్లు లేని పేదలందరికీ సబ్సిడీతో కూడిన ఇందిరమ్మ గృహాల మంజూరు,జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల అభివృద్ధి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మీనా కుమారి,శరత్ కుమార్ రెడ్డి,ముబారక్ ఖాన్,అప్సర్ షరీఫ్,ఈశ్వరయ్య,మహమ్మద్ షరీఫ్,మహబూబ్ పీర్,ఖాదర్ బాషా,ఆర్.నాగరాజు,పాలేటి,ఈశ్వరమ్మ,మహమ్మద్ అలీ,నాగరాజు పాల్గొన్నారు.

# ‘ఆపరేషన్ మోబీ ట్రాక్’తో రూ.12.67 కోట్ల విలువైన మొబైళ్ల రికవరీ

**-9వ విడతలో విలువైన 610 మొబైళ్లు బాధితులకు అందజేత -పోలీసు సిబ్బందికి ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ ప్రశంసలు**





**కడప జూలై 8 (ప్రజా సీమ):**

కడప జిల్లా పోలీసుల “ఆపరేషన్ మోబీ ట్రాక్” ద్వారా భారీ స్థాయిలో మొబైల్ ఫోన్ల రికవరీ కొనసాగుతోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రత్యేక చొరవతో సైబర్ క్రైమ్ విభాగం జజు×= (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్, ×వీజు× ట్రేసింగ్, ఈూ ట్రాకింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ ఇంటెలిజెన్స్ టూల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి 9వ విడతలో రూ.1.22 కోట్ల విలువైన 610 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసింది. ఇప్పటి వరకు 9 విడతల్లో మొత్తం రూ.12.67 కోట్ల విలువైన 6,487 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొబైల్ రికవరీలో రాష్ట్రస్థాయిలోనే కడప జిల్లా అగ్రగామిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే జజు×= పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం వల్ల ×వీజు× ఆధారంగా త్వరితగతిన ట్రేస్ చేసి ఫోన్లను రికవరీ చేయడం సాధ్యమవుతోందన్నారు. సైబర్ నేరాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే వీడియో కాల్స్, ఫిషింగ్ కాల్స్, ఈ–మెయిల్స్‌కు స్పందించవద్దని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించడం, అలాగే చీజ౯ా పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ పోయిన వెంటనే బ్యాంక్ ఖాతాలు, సిమ్ కార్డును బ్లాక్ చేయడం, గూగుల్ పే, ఫోన్‌పే వంటి ఖూ× యాప్‌లకు బయోమెట్రిక్ లేదా ద్వి–దశల భద్రతను అమలు చేయడం, గూగుల్/ఆపిల్ ఐడీ, వాట్సాప్, ఈ–మెయిల్, సోషల్ మీడియా పాస్‌వర్డ్లు మార్చడం, ‘ఫైండ్ మై డివైస్’ లేదా ‘ఫైండ్ మై ఐఫోన్’ ద్వారా ఫోన్‌ను లాక్ చేయడం లేదా డేటాను తొలగించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సెకండ్ హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో అసలు బిల్లు, బాక్స్, విక్రేత గుర్తింపు వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో విశేష కృషి చేసిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎ. మధు మల్లేశ్వర రెడ్డి, అలాగే పోలీసు సిబ్బంది ఎస్. ఇస్రాయెల్, కె.బి.వి. కృష్ణారెడ్డి, సి. శివశంకర్ రావు, పి. ఖాదర్ హుస్సేన్, ఎన్. చంద్రనారాయణ రెడ్డి, టి. వాసులను ఎస్పీ ప్రశంసాపత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్, ఇన్‌స్పెక్టర్ టి. రెడ్డెప్ప, జిల్లా పీఆర్‌వో వి. బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థులకు ప్రతిష్టాత్మక ఐఎస్టీఈ అవార్డులు ప్రదానం

**- ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ప్రశంసలు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థులు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టీఈ) –2025,ఆంధ్రప్రదేశ్ విభాగం ఇటీవల ప్రదానం చేసిన ప్రతిష్ఠాత్మక విద్యార్థి అవార్డులను అందుకున్నారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,శ్రీకాకుళం జిల్లా,టెక్కలిలోని ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఎఐటీఏఎం) కళాశాలలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో బెస్ట్ సీఎస్ఈ స్టూడెంట్ అవార్డును ఎం.హర్షితా రెడ్డి,బెస్ట్ ఈసీఈ స్టూడెంట్ అవార్డును ఎ.సత్య ప్రియ,బెస్ట్ మెకానికల్ ఇంజినీరింగ్ స్టూడెంట్ అవార్డును కె.మహమ్మద్ అజ్మతుల్లా,బెస్ట్ స్టూడెంట్ ఇన్నోవేటర్ అవార్డును సీఎస్ఈ విభాగానికి చెందిన గోర్ల తేజ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం (జేఎన్టీయూఏ) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన రావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ హెచ్.సుదర్శన రావు మాట్లాడుతూ సాంకేతిక విద్యాభివృద్ధికి ఐఎస్టీఈ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని,విద్యార్థుల్లో జ్ఞానం,నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు,ఆవిష్కరణ దృక్పథాన్ని పెంపొందించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో యువత విశేష ప్రతిభ కనబరచాలన్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ ప్రతాప్‌సింహ్ కాకాసాహెబ్ దేశాయ్ (ప్రెసిడెంట్,ఐఎస్టీఈ, న్యూఢిల్లీ),ప్రొఫెసర్ జి.రంగ జనార్దన్ (ఛైర్మన్,ఐఎస్టీఈ),ప్రొఫెసర్ బి.ఈశ్వర్ రెడ్డి (సెక్రటరీ,ఐఎస్టీఈ–ఆంధ్రప్రదేశ్),డాక్టర్ పొట్లూరి రవీంద్ర బాబు,ప్రొఫెసర్ టి.ఎస్.ఎస్.బాలాజీ,డాక్టర్ శివప్రసాద్ రెడ్డి (నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్,ఐఎస్టీఈ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ఐఎస్టీఈ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ నుంచి మిట్స్ విద్యార్థులు అవార్డులు అందుకోవడం యూనివర్సిటీకి గర్వకారణమన్నారు.అవార్డులు పొందిన విద్యార్థులను మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,ఐఎస్టీఈ కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.శ్రీ దివ్య,విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.



# సమరసతతో కూడిన సమాజ నిర్మాణమే నిజమైన సేవ

## పోతు గుంట రమేష్ నాయుడు

**రైల్వే కోడూరు (ప్రజా సీమ)**

రైల్వేకోడూరు లోని ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు సమరసత సేవా ఫౌండేషన్ తిరుపతి విభాగ్ మూడు జిల్లాలు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల మండల కన్వీనర్లు సహకరివేనర్ల శిక్షణా తరగతులు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మరియు మాజీ ఎమ్మెల్సీ భత్యాల చెంగల్రాయుడు, ఎస్ ఎస్ ఎఫ్ ప్రాంత అధి కారి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషిలో సేవాభావాన్ని పెంపొందిస్తూ, సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో సమరసత సేవా ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. సమాజంలో సమరసతకు ప్రోత్సాహం,విద్య, సంస్కారం, విలువలతో బాల వికాస్ కార్యక్రమాలు, ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణకు సహకారం, సేవా దృక్పథంతో బలహీన వర్గాల సాధి కారతకు కృషి, మనందరం కలిసుంటేనే సమాజం బలపడుతుంది, సేవ చేస్తేనే జీవితం సార్థకమవుతుంది, రండి సమరసతతో కూడిన సమాజ నిర్మాణంలో మన వంతు పాత్ర పోషిద్దాం. అని అన్నారు సమాజంలో జరుగుతున్న మతమార్పిడులను జరగకుండా చూడడం మారిన వారిని తిరిగి హిందుత్వంలోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేయాలని భారతదేశాన్ని తిరిగి విశ్వ గురువుగా చూడాలని మన హైందవ సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వెంగల్రెడ్డి శ్రీనివాసులు అన్ని మండలాల మండల కన్వీనర్లు సహా కన్వీనర్లు పాల్గొన్నారు.





# కల్లాపి పౌడర్ తయారీ యూనిట్లపై సంయుక్త దాడులు

**-ఐదు యూనిట్లు సీజ్.. యజమానులపై క్రిమినల్ కేసులు -కడప జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్**

**కడప జూలై 8 (ప్రజా సీమ) :**

ప్రొద్దుటూరు ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కళ్లాపి పౌడర్ (పేడ నీళ్ల పౌడర్) తయారీ యూనిట్లపై జూలై 7న జిల్లా పోలీసు శాఖ వివిధ అమలు, నియంత్రణ శాఖలతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. బుధవారం కడప జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీ సౌభాగ్య కుంకుమ ఇండస్ట్రీ, కామధేను కుంకుమ ఇండస్ట్రీ, శ్రీ మహాలక్ష్మి కుంకుమ/పసుపు ఇండస్ట్రీ, చంద్రిక ట్రేడర్స్, శ్రీదేవి––భూదేవి కలాపి ఇండస్ట్రీలపై తహసీల్దార్, కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల శాఖ, అగ్నిమాపక శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ శాఖ, మున్సిపల్ అధికారులు, ఏపీఎస్పీడీసీఎల్, పోలీసు శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమైన Auramine-O అనే ప్రమాదకర రసాయనాన్ని ఉపయోగించి కళ్లాపి పౌడర్ తయారు చేస్తున్నట్లు, పర్యావరణ, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అగ్నిమాపక భద్రతా పరికరాలు లేకపోవడం, నీటి కాలుష్య నివారణ చట్టం––1974, వాయు కాలుష్య నియంత్రణ చట్టం––1981 ప్రకారం అవసరమైన అనుమతులు లేకుండానే పరిశ్రమలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ, తక్కువ ధరకు లభించడం వల్ల ఆవు పేడకు ప్రత్యామ్నాయంగా అనేక కుటుంబాలు కళ్లాపి పౌడర్‌ను వినియోగిస్తున్నప్పటికీ, కొందరు తయారీదారులు విషపూరిత రసాయనాలు కలపడం వల్ల ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందన్నారు. ఈ విషపూరిత పదార్థం ఇళ్లలో సులభంగా అందు బాటులో ఉండటం వల్ల ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు విషప్రయోగాలు పెరుగుతున్నాయని, 2025 జనవరి 1 నుంచి 2026 జూలై 6 వరకు వైఎస్సార్ కడప జిల్లాలో కళ్లాపి పౌడర్ సేవించి 19 మంది ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. సంయుక్త తనిఖీల్లో గుర్తించిన ఉల్లంఘనల ఆధారంగా ఐదు తయారీ యూనిట్లను పంచనామా నిర్వహించి సీజ్ చేసి సీల్ చేశామని, తహసీల్దార్ ఫిర్యాదు మేరకు యజమానులపై సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసే చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రజలు అనుమతులు లేని తయారీదారుల నుంచి కళ్లాపి పౌడర్ కొనుగోలు చేయవద్దని, అక్రమ తయారీ, నిల్వ లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు తెలియజేసి చట్టపరమైన చర్యలకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




# 2002 మ్యాపింగ్‌పై అపోహలు నమ్మవద్దు పెనగలూరు ఎంఆర్ఓ ప్రేమ్ కుమార్



**పెనగలూరు (ప్రజా సీమా )**

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పెనగలూరు మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) ప్రేమ్ కుమార్ సూచించారు. 2002 మ్యాపింగ్ లేకపోతే ఓటు తొలగిపోతుందనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2002 మ్యాపింగ్ అనేది ఓటర్ల వివరాల ధృవీకరణకు సంబంధించిన సాధారణ ప్రక్రియ మాత్రమేనని, ఇది ఓటు హక్కును స్వయంచాలకంగా రద్దు చేసే ప్రక్రియ కాదన్నారు. 2002 మ్యాపింగ్ జరగలేదనే కారణంతో ఎవరి పేరు కూడా వెంటనే ఓటర్ల జాబితా నుంచి తొలగించబడదని తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి అర్హత కలిగిన ఓటరికి తన వివరాలను సమర్పించుకునే అవకాశం ఉంటుందని, అవసరమైన పత్రాలను అందజేసి తన అర్హతను నిరూపించుకోవచ్చని చెప్పారు. పూర్తి విచారణ, ధృవీకరణ అనంతరమే ఎన్నికల అధికారులు ఏవైనా నిర్ణయాలు తీసుకుంటారని వివరించారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని ఎంఆర్ఓ ప్రేమ్ కుమార్ సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఓటు హక్కును పరిరక్షించడం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రజల సహకారంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని ఎంఆర్ఓ ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# కలకడ తాసిల్దార్ ఆఫీస్ లో రెండేళ్లుగా నిలిచిన తాగునీటి సమస్యకు పరిష్కారం

కలకడ ప్రజసీమ :

కలకడ ఎమ్మార్వో కార్యాలయంలో రెండేళ్లుగా నిలిచిపోయిన బోరు మోటార్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బోరు మోటార్‌ను మరమ్మతులు చేయించి, సింగిల్ ఫేజ్ మోటార్‌ను అమర్చడంతో కార్యాలయానికి మళ్లీ నీటి సరఫరా ప్రారంభమైంది. ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది సమస్యను తెలియజేయడంతో టిడిపి నాయకులు, మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ నజముద్దీన్ వెంటనే స్పందించారు. సుమారు రూ.18 వేల వ్యయంతో బోరు మోటార్ మరమ్మతులు పూర్తి చేయించి, నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు షేక్ నజముద్దీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో రెండేళ్లుగా ఎదురవుతున్న తాగునీటి ఇబ్బందులకు తెరపడిందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మహేశ్వరి బాయ్, కో ఆప్షన్ నెంబర్ నిజాముద్దీన్ తెలుగుదేశం నాయకులు షేర్ కోనవంక బాబు తదితరులు పాల్గొన్నారు.



# దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.

## పాల్గొన్న వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు.

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకల సందర్భంగా కోడూరు పట్టణంలోని స్థానిక టోల్గేట్ సమీపాన గల అయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మరియు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు. ఈ సందర్భంగా కేకు ను కట్ చేసి పంచిపెట్టారు అనంతరం రామిరెడ్డి ధ్వజారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రదాతగా, అభివృద్ధి విధాతగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సేవలను కొనియాడారు పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ఆరోగ్య సేవలు, విద్యావకాశాలు, సాగునీటి ప్రాజెక్టులు వంటి రంగాల్లో మహానేత డాక్టర్ వైఎస్సార్





చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా ధ్వజారెడ్డి పేర్కొన్నారు. ప్రజల కోసం ఆలోచించిన నాయకుడిగా, ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేతగా వైఎస్సార్ ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని, చిరస్మర నీయుడని ఆయన అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ధ్వజా రెడ్డితోపాటు నివాళులు అర్పించిన వారిలో ఉప సర్పంచ్ తోట శివ సాయి, జడ్పిటిసి రత్నమ్మ ,అర్జున రాజు, ధనజయ నాయుడు, ప్రతాప్ రెడ్డి,సుబ్బరామరాజు, బత్తిన ఆనంద్ యాదవ్, మండల శివయ్య, మైనార్టీ నాయకులు మస్తాన్, మూజీఫ్, సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, హరికృష్ణ రెడ్డి, రామకృష్ణ ,ఆర్వి రమణ, గోపి చంగల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, రమణయ్య, శైలజ, ఎంపిటిసిలు జనార్దన్ రాజు ,నూక మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి,ప్రసాద్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, రౌఫ్,లతా, షఫీ, అబ్దుల్ సలామ్, ఫరూక్,మణి, మాజీ సర్పంచ్ లు ఓబుల్ రెడ్డి, బై శంకర్ రెడ్డి, రేడయ్య రెడ్డి, రమణారెడ్డి,వెంకటయ్య, తేజ రెడ్డి,చలపతి, శారదమ్మ, రాజారెడ్డి, కొంచెం హరి , వెంకటేష్ ,నాగరాజు, అనంతరాజుపేట మని, అనంతరాజుపేట షఫీ, మరియు పార్టీ నాయకులు వున్నారు.

# ఓటర్ల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి

## ప్రత్యేక అధికారి దయాకర్ రెడ్డి

కలకడ ప్రజసీమ :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) కార్యక్రమంలో భాగంగా కలకడ మండలంలోని రాతిగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నంబర్––64ను మండల ప్రత్యేక అధికారి దయాకర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపీడీవో కూడా కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం డిజిటలైజ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి ఓటర్ల డిజిటలైజేషన్ శాతాన్ని గణనీయంగా పెంచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అలాగే, ప్రజలకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాల్లో ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని దయాకర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ నిర్ణీత గడువులోపు ూ×= ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కూడా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, గ్రామస్థుల సహకారంతో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్వర్ణ గ్రామం సిబ్బంది, సంబంధిత అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామస్థులతో ప్రత్యేక అధికారి దయాకర్ రెడ్డి మాట్లాడి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.



# సిద్ధవటంలో బిజెపి బి ఎల్ ఎ ల సమావేశం

## -కడప జిల్లా బిజెపి ఇన్చార్జి కొల్లా చిట్టిబాబు -మండల బిజెపి అధ్యక్షులు సుబ్రమణ్యం





సిద్ధవటం ప్రజా సీమ

కడప జిల్లా బి.జె.పి పార్టీ ఇన్చార్జిగా నూతనంగా ఎన్నికైన కొల్లా చిట్టిబాబు మండలాల పర్యటనల్లో భాగంగా బుధ వారం సిద్ధవటం మండలంలో పర్య టించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా మండల అధ్యక్షుడు అధ్యక్షతన బుధ వారం ఉదయం సిద్ధవటం ఆర్,అండ్. బి బంగ్లా నందు, మండల అధ్యక్షుడు మండల పదాధికారులు మరియు బి.ఎల్.ఏ -2 ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో చిట్టి బాబు మాట్లాడుతూ బి.జె.పి ప్రజల కోసం, ప్రజల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ అని, దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎంతగానో దేశం, రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణిస్తూ ఉన్నాయని తెలియజేశారు, అలాగే ఎలక్షన్ కమిషన్ ప్రవేశపెట్టిన సర్ ఒక బృహత్తర కార్యక్రమమని,ఈ కార్యక్రమం ఓటరు స్వచ్ఛతకు ఎంతగానో ఉపయోగపడుతుందని, భారత దేశంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసు కోవాలని పిలుపు నివ్వడం జరిగింది. అలాగే రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించడం జరిగింది. మండలంలో ఉన్న ప్రతి కార్యకర్త ప్రజలకు అందు బాటులో ఉంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించ డంలో తన వంతు బాధ్యతగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కడప జిల్లా బి.జె.పి ప్రధాన కార్యదర్శి కామినేని ప్రవీణ్ నాయుడు మాట్లాడుతూ బి.జె.పి.ని సంస్థాగతంగా పటిష్ట పరిచే విధంగా ప్రతి బి.జె.పి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. రాజంపేట అసెంబ్లీ టోలీ సభ్యులు మరియు బి.జె.పి సీనియర్ నాయకులు ఆదినారాయణ ఎస్.ఐ.ఆర్ నందు ఉన్న కొన్ని సందేహాలను నివృత్తి చేయడం చేయడం జరిగింది. అలాగే ఓబులేసు డిజిటల్ ప్లాట్ ఫామ్ లర్నింగ్ ప్రోగ్రాం, నమో యాప్, సరళ యాప్ గురించి సభ్యులకు ప్రాక్టికల్ గా వివరించడం జరిగింది. అలాగే సిద్ధవటం గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ డాక్టర్ గారిని నియమించవల సిందిగా, ప్రభుత్వానికి ఈ సమస్యపై రిప్రజెంటేషన్ ఇవ్వవలసిందిగా సంబంధిత మంత్రి గారితో చర్చించి త్వరితిగతిన హాస్పిటల్ నందు డాక్టర్ నియామకంను చేపట్టవలసిందిగా మండల ప్రజల పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుబ్ర మణ్యం , బి.జె.పి సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శులు కాకర్ల భాస్కర్ రెడ్డి , మాచుపల్లి జి.వి.ఎస్ రవిశంకర్ రెడ్డి , బిఎల్ఎ– 2 లు బాలకృష్ణ రెడ్డి, శివారెడ్డి గారు, అక్కి శెట్టి మనీ , జ్యోతి రాజారెడ్డి , కమ్మపాలెం కాశి, గాండ్లపాలెం లక్ష్మీనారాయణ , మొదలగు బి.జె.పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

సిద్ధవటం ప్రజా సీమ

ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలోని సిద్ధవటం, నందలూరు, ఒంటిమిట్ట మండలాల్లో ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తూ రౌడీయిజం చేస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని రౌడీ షీటర్ల పై నిఘా వేసి ఉంచామని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆయన బుధవారం మాట్లాడుతూ పెన్నా పరివాహ ప్రాంతాలలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలని ఇసుక అక్రమ రవాణా దారులకు ఆయన హెచ్చరించారు కొన్ని పెన్నా పరివాహ ప్రాంతాలలో ఇసుక రవాణా జరుగుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారని కొన్ని ప్రాంతాలలో నిఘా వేసి ఉంచామని ఇసుక అక్రమ దారులకు ఆయన హెచ్చరించారు రౌడీ షీటర్లు గ్రామాలు ప్రశాంతత వాతావరణంలో ఉండేటట్లు సహకరించాలని రౌడీయిజం చేస్తే కఠినమైన చర్యలు తప్పవని తెలిపారు అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు



# పీలేరులో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు

## మహానేత వైఎస్సార్ ఆశయాలు చిరస్మరణీయం...

పీలేరు ప్రజసీమ :

మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పీలేరులోని పీఎల్ఆర్ గార్డెన్స్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముందుగా బాణాసంచా కాల్చి వేడుకలను ప్రారం భించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేస్తూ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు "వైఎస్సార్ అమర్ రహే" అంటూ నినాదాలు చేశారు. అనంతరం దండు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన పాలనలో రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు, 104 వైద్య సేవలు, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని కొని యాడారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు పాదయాత్ర చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేసిన



గొప్ప ప్రజానాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా తత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చక్రధర్, లోకనాథ్, ద్వారకనాథ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, ఆనంద్, ఉదయ్, షాకీర్, కాలనీ చిన్న, మునీర్, సునీల్ కుమార్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమ కేసుల నుండి తెలుగు తమ్ముళ్లకు విముక్తి ఎప్పుడు..?

## – కోర్టుల చుట్టూ తిరుగుతున్న టిడిపి నేతలు

మదనపల్లె (ప్రజా సీమ) :

గత వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులలో భాగంగా మదనపల్లి కోర్టుకు బుధవారం పలువురు టిడిపి నాయకులు హాజరయ్యారు. గుత్తికొండ త్యాగరాజు, ఆర్.జె.వెంకటేష్, విజయమ్మ, ఒట్టికొండ వెంకటేష్,రాటకొండ మధుబాబు,మల్లికార్జున,నరసింహా రెడ్డి, బాల కృష్ణారెడ్డి, శ్యామల,రెడ్డెప్ప, కృష్ణమూర్తిలు హాజరైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఇప్పటి వరకు ఎత్తివేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ఇప్పటికి కోర్టులు చుట్టూ తిరుగుతున్నామన్నారు. పార్టీ అధిష్టానం ఈ అంశంపై దృష్టి సారించి గతప్రభుత్వం బనాయించిన కేసులను వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడు మందకృష్ణ మాదిగ: పురం రామమూర్తి

**పీలేరు ప్రజాసీమ :**

ఎంఆర్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలు పీలేరు పట్టణంలోని కోటపల్లి క్రాస్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ పురం రామమూర్తి, టీడీపీ బీసీ సీనియర్ నాయకుడు పోలిశెట్టి సురేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ కేవలం మాదిగ సామాజిక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, బడుగు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమ నాయకుడని కొనియాడారు.సమాజంలోని అణగారిన వర్గాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు ఎన్నో ఉద్యమాలు చేపట్టారని, ప్రజా సమస్యలపై పోరాటాలకు కొత్త దిశ చూపిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని పేర్కొన్నారు. ఉద్యమాల ద్వారా హక్కులు సాధించాలనే స్ఫూర్తిని ఆయన అందించారని, నేడు వివిధ సామాజిక వర్గాల నాయకులు తమ వర్గాల సమస్యలపై పోరాటాలు చేయడానికి ఆయన ఉద్యమాలే ప్రేరణగా నిలిచాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో, పట్టుదలతో ఉద్యమిస్తే విజయం తప్పదని, అలాంటి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ మందకృష్ణ మాదిగ నుంచి నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ యువ నాయకులు ఆర్ఎస్ మహేష్, వెంకీ, జాసిన్, దినేష్, ఎంఈఎఫ్ నాయకుడు దుద్దు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ పీలేరు మండల అధ్యక్షుడు గండికోట రెడ్డికుమార్, కలకడ మండల అధ్యక్షుడు వంగిమల్ల



హరినాథ్, కేవీపల్లి మండల అధ్యక్షుడు సందిపోగుల రాము, ఎంఎస్పీ పీలేరు మండల అధ్యక్షుడు ఇంగ్లే బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, మురళి, ఎమ్మార్పీఎస్ యువ నాయకులు యశస్విని, నరసింహ, పవన్, రాము, జానీ, హరీష్, హర్ష, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# మాజీ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించిన ఓబుళవారిపల్లె కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, ఎస్సార్సీపీ టియుసి నాయకులు సిగమాల సతీష్ రెడ్డి

## పాల్గొన్న వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు.

**రైల్వే కోడూరు ( ప్రజా సీమ )**

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకల సందర్భంగా వైఎస్ఆర్సిపి కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో అయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన నియోజకవర్గ వైయస్సార్ సిపిటియుసి నాయకులు సిగమాల సతీష్ రెడ్డి (రామచంద్ర రెడ్డి ), రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ నూక జైపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి టి యు సి నాయకులు సినిమాల సతీష్ రెడ్డి( రామచంద్రారెడ్డి ), దీపక్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ ప్రదాతగా, అభివృద్ధి విధాతగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సేవలను కొనియాడారు పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ఆరోగ్య సేవలు, విద్యావకాశాలు, సాగునీటి ప్రాజెక్టులు వంటి రంగాల్లో మహానేత డాక్టర్ వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల కోసం ఆలోచించిన నాయకుడిగా, ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేతగా వైఎస్సార్ ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని, చిరస్మర నీయుడని ఆయన అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులు అర్పించిన వారిలో దీపక్ రెడ్డి, సర్పంచ్ నూక జయపాల్ రెడ్డి, పాపి రెడ్డి, మారె సుకుమార్, రమేష్ మరియు పార్టీ శ్రేణులు నాయకులు, అభిమానులు కార్యకర్తలు.



# ఎస్ఐఆర్‌పై ప్రజలు అపోహలు వీడాలి

## ఓటు హక్కు రద్దు కాదు..

## అర్హులందరికీ అవకాశం :

## తాసిల్దార్ మురళీకృష్ణ

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అపోహలకు గురికావద్దని పుల్లంపేట తాసిల్దార్ మురళీకృష్ణ కోరారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని తెలిపారు. 2002 ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు ఉండటం కేవలం ప్రాథమిక అర్హత మాత్రమేనని, ఈ ప్రక్రియలో ఎవరి ఓటు హక్కూ స్వయంచాలకంగా రద్దు కాదని స్పష్టం చేశారు. అలాగే జాబితాలో పేరు లేకపోయినా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే బీఎల్ఓలు లేదా మండల రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాసిల్దార్ మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.



# ప్రజలు మరువలేని మహానేత స్వర్గీయ వైఎస్సార్

## - వైకాపా యువనేత హర్షవర్ధన్ రెడ్డి ప్రశంసలు

## - ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,బ్రెడ్,ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

దివంగత మహానేత,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకొని మదనపల్లె సర్వబోధన ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బుధవారం పండ్లు,బ్రెడ్,ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.రాజంపేట ఎంపీ పి.వి.మిథున్ రెడ్డి,మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి (హర్ష) సేవా కార్యక్రమాలని నిర్వహించారు.ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం సేవలందించిన మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ అమలు చేసిన పథకాలు,ప్రజల పట్ల ఆయన చూపిన మానవత్వం చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగుల సహాయకులు,ప్రజలకు పండ్లు,బ్రెడ్‌తోపాటు ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భయ్యా రెడ్డి,రెడ్డి భాస్కర్,పూర్ణ,రతీష్,అశోక్ రాయల్,కౌశిక్ రాజు,గోవా బ్రదర్స్,గిరీష్,దీపు,వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.





# గాదంకిలో గంగమ్మ జాతరకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

**ప్రజా సీమ : పాకాల.**

పాకాల మండలం గాదంకిలో బుధవారం జరిగిన గంగమ్మ జాతరకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తరువాత పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి వారి ఆతిథ్యం స్వీకరించారు. గంగమ్మ జాతర సందర్భంగా గ్రామపెద్దలు, పార్టీ నాయకులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి విందులో పాలుపంచుకున్నారు. ఈ జాతర కార్యక్రమంలో పాకాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, గాదంకికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేదల గుండె చప్పుడు స్వర్గీయ మాజీ సీఎం వైఎస్సార్

## - వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల గుండె చప్పుడని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏకరీముల్లా పేర్కొన్నారు.బుధవారం 14వ వార్డులో మాజీ సీఎం వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలను పార్టీ నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ ఎనలేని కృషిచేశారన్నారు. ముఖ్యంగా ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,జలయజ్ఞం,108 వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.పేద ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు.స్వర్గీయ వైయస్సార్ అడుగుజాడల్లో ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పయనిస్తున్నారని, నవరత్నాలు సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడారు .వైయస్సార్ ఆశయ సాధనకు వైకాపా శ్రేణులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ షబానా,అస్మత్ జాన్,రమాదేవి,రఫీ,విజయ్ కుమార్ రెడ్డి,యర్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదల గుండె చప్పుడు స్వర్గీయ మాజీ సీఎం వైఎస్సార్

## - వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల గుండె చప్పుడని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏకరీముల్లా పేర్కొన్నారు.బుధవారం 14వ వార్డులో మాజీ సీఎం వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలను పార్టీ నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ ఎనలేని కృషిచేశారన్నారు. ముఖ్యంగా ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,జలయజ్ఞం,108 వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.పేద ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు.స్వర్గీయ వైయస్సార్ అడుగుజాడల్లో ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పయనిస్తున్నారని, నవరత్నాలు సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడారు .వైయస్సార్ ఆశయ సాధనకు వైకాపా శ్రేణులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ షబానా,అస్మత్ జాన్,రమాదేవి,రఫీ,విజయ్ కుమార్ రెడ్డి,యర్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్‌కు పిలుపు

## జీవో నెం.396 రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఎంఎస్ నెం.396 కారణంగా దస్తావేజు లేఖర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం సమర్పించారు. జీవో అమలుతో దస్తావేజు లేఖర్లు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, తమ ఉపాధి ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించి వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూలై 9, 10 తేదీల్లో రెండు రోజుల పాటు పెన్‌డౌన్ నిర్వహిస్తున్నట్లు సబ్ రిజిస్ట్రార్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయసింహ. జగదీష్ .శివరాం. జాకీర్ .వేణు చంద్ర. బాలాజీ తదితరులు పాల్గొన్నారు



ప్రజాసీమ

# గర్నిమిట్టలో ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

**కేవీ పల్లి ప్రజాసీమ :**

కేవీపల్లి మండలంలోని గర్నిమిట్ట గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ ఎం. వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ శృతి, మాజీ జడ్పీటీసీ జయన్న, సి.కె. ఎర్రంరెడ్డి, శ్రీను రెడ్డి, దిగువ వగళ్ల శ్రీనివాసులు రెడ్డి, ఎర్రంరెడ్డి, రవిచంద్ర రెడ్డి, గౌస్, నాగ, వేణుగోపాల్, మహేష్ రెడ్డి, రాజన్న, సురేంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అమీర్, నబి భాష, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ రమేష్, రఘునాథ్ రెడ్డి, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు . అనంతరం పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ చేసి పంచుకుని జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.



# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## రిమ్స్ సి.ఐ రాజగోపాల్

**కడప జూలై 8 (ప్రజాసీమ):**

ర్యాగింగ్‌కు పాల్పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ రాజగోపాల్ విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు బుధవారం రిమ్స్ మెడికల్ కాలేజీ బయోకెమిస్ట్రీ ఆడిటోరియంలో నిర్వహించిన యాంటీ-ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ర్యాగింగ్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చేసినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం గౌరవంగా వ్యవహరించాలని, మహిళా విద్యార్థినులు అత్యవసర పరిస్థితుల్లో 'శక్తి' యాప్ ద్వారా పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా చేరిన విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కేసు తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా వంటి చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. జమున, ఎస్.ఐ చంద్రమోహన్, అధ్యాపకులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# యువత అన్నిరంగాల్లో అద్వితీమైన ప్రగతి సాధించాలి

## - కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆకాంక్ష

## - ఘనంగా చిప్పిలి హరి జన్మదిన వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

యువత అన్నిరంగాల్లో అద్భుత ప్రగతి సాధించాలని కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి,పొన్నిటిపాళ్యం మాజీ సర్పంచ్ పార్వతమ్మలు ఆకాంక్షించారు. బుధవారం చిప్పిలి హరి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చలపతి మాట్లాడుతూ గత ఎన్నికలలో మా గెలుపు కోసం కృషి చేసిన వారికి సహాయ,సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని హరికి హామీ ఇచ్చారు. మంచి యువకుడు, ఉత్సాహవంతుడు అని కొనియాడుతూ భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్,మహమ్మద్ రఫీ,బివైఎస్ అధ్యక్షులు పునీత్ కుమార్,చిరు, శ్రీధర్, ఎర్రబాబుశివ తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లెలో దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

## – జీవో 396ను రద్దుచేయాలని డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖర్లు,వారి సహాయకులు ఆందోళనను ఉధృతం చేశారు. గత ఏడు రోజులుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారు,బుధవారం పెన్ డౌన్ నిరసనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ జీవోతో రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్ల వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నమ్ముకుని జీవనోపాధి పొందుతున్న వేలాది మంది దస్తావేజు లేఖర్లు,వారి సహాయకుల కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదంలో పడతాయన్నారు. ఈ వృత్తిపై ఆధారపడిన కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీవో 396ను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంతో పాటు అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవోను రద్దు చేసి దస్తావేజు లేఖర్ల జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రంగు గుణ శేఖర్,జాయింట్ సెక్రటరీ కంగేరి నంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో మదనపల్లె కమిటీ సభ్యులు మంచినీళ్ల నాగ మునీంద్ర,రంగు రాజేంద్ర,రెడ్డెప్ప యాదవ్,లవాని మహమ్మద్ ఖాన్,కరూర్ వెంకటేష్,రామయ్య గుప్తా,సాయిరాం,మచ్చా నారాయణ,చంద్రశేఖర్,సాయి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోవూరువారి పాలెం అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం

## చిన్నారులకు పలకలు బలపాలు పంపిణీ

## హోమియో మందులు పంపిణీ స్వర్గీయ ముప్పవరపు.ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం

**ప్రజా సీమ ప్రతినిధి - చిల్లకూరు**

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం కోవూరువారి పాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కోట మండలం చెందోడు గ్రామానికి ఎంవి రావు ఫౌండేషన్ వారు నిర్వహించారు. ముప్పవరపు.ఆదిలక్ష్మి చనిపోయిన తేదీని పురస్కరించుకుని వారి జ్ఞాపకార్థం ఎం.వి రావు ఫౌండేషన్ వారి సౌజన్యంతో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకలు బలపాలు పంపిణీ చేశారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. తదుపరి చిన్నారులకు గ్రామస్తులకు ఉపాధ్యాయులకు వేసవిలో వచ్చే అమ్మవారు, చికెన్ పాక్స్ రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వారికి హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ వయసులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోవూరువారి పాలెం ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయుడు అంగన్వాడి టీచర్, ఆయా, ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు...






# ఎఫ్‌పీఓల బలోపేతానికి సమష్టి కృషి అవసరం

- స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి రైతుల ఆదాయం పెంచాలి
- జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. వెంకటేశ్వర్

**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పీఓలు) అభివృద్ధికి వ్యవసాయ, అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన ఎఫ్‌పీఓల జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో ఎఫ్‌పీఓల అభివృద్ధి ఆశించిన స్థాయిలో లేదని పేర్కొంటూ, స్థానికంగా పండించే వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించడం, సమర్థవంతమైన బ్రాండింగ్, మార్కెటింగ్ ద్వారా రైతుల ఆదాయాన్ని 10 నుంచి 15 శాతం వరకు పెంచుకోవచ్చన్నారు. అలాగే జీఏపి సర్టిఫికేషన్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉత్పత్తులకు అధిక విలువ లభిస్తుందని తెలిపారు. రానున్న పదేళ్లలో ప్రతి రైతు ఎఫ్‌పీఓలో సభ్యుడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ., జిల్లాలో 38 ఎఫ్‌పీఓలు, వాటికి అనుబంధంగా 15 సీబీబీఓలు పనిచేస్తున్నాయని తెలిపారు.

# ఆత్మకూరు నియోజకవర్గ మర్రిపాడు మండలంలో 'సర్ ' కార్యక్రమం

## త్వరితగతిన పూర్తి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు పరిశీలకులు శనివారపు మోహన్ రెడ్డి

**ఆత్మకూరు ప్రజా సీమ**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం ఎపిలగుంట ,గ్రామాల్లో "సర్ " కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ మర్రిపాడు మండల పరిధిలోని క్లస్టర్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి బూత్ లెవెల్ ఆఫీసర్ (దీూా) అశోక్ రెడ్డితో కలిసి ఓటర్ల నమోదు, మరియు అక్కడున్న కార్యకర్తలతో సర్ యొక్క అవగాహన తెలుపుతూ ఈ వెరిఫికేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.?పార్టీ ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితా సవరణ, నమోదు వివరాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంటింటికి తిరిగి నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు





# ఎఫ్‌పీఓల బలోపేతానికి సమష్టి కృషి అవసరం

- స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి రైతుల ఆదాయం పెంచాలి
- జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. వెంకటేశ్వర్

**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పీఓలు) అభివృద్ధికి వ్యవసాయ, అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన ఎఫ్‌పీఓల జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో ఎఫ్‌పీఓల అభివృద్ధి ఆశించిన స్థాయిలో లేదని పేర్కొంటూ, స్థానికంగా పండించే వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించడం, సమర్థవంతమైన బ్రాండింగ్, మార్కెటింగ్ ద్వారా రైతుల ఆదాయాన్ని 10 నుంచి 15 శాతం వరకు పెంచుకోవచ్చన్నారు. అలాగే జీఏపి సర్టిఫికేషన్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉత్పత్తులకు అధిక విలువ లభిస్తుందని తెలిపారు. రానున్న పదేళ్లలో ప్రతి రైతు ఎఫ్‌పీఓలో సభ్యుడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ., జిల్లాలో 38 ఎఫ్‌పీఓలు, వాటికి అనుబంధంగా 15 సీబీబీఓలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఎఫ్‌పీఓలతో తరచూ ఆన్‌లైన్ సమావేశాలు నిర్వహించి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమైన ఎఫ్‌పీఓలకు కస్టమ్ హైరింగ్ సెంటర్లు, కిసాన్ డ్రోన్లు, ఆయిల్ మిల్లులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ లైసెన్సులు అందజేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఎఫ్‌పీఓలు, సీబీబీఓల ప్రతినిధులు, ఎల్‌డీఎం, కేవీకే శాస్త్రవేత్తలు, ఆత్మ అధికారులు పాల్గొన్నారు.







# భాకరాపేట ఘాట్లో టమాటా లారీ బోల్తా

**ప్రజాదమీక్ష : చంద్రగిరి.**

చంద్రగిరి మండలం భాకరాపేట ఘాట్ రోడ్డులో బుధవారం మధ్యాహ్నం ఒక లారీ ప్రమాదం జరిగింది. రాయచోటి నుండి తిరుపతి వైపు టమాటా లోడ్‌తో వస్తున్న ఒక మినీ లారీ ఘాట్ రోడ్డులో ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదం వల్ల లారీలో ఉన్న టమాటాలన్నీ రోడ్డంతా చల్లాచెదురుగా పడిపోయాయి. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ ఇద్దరికీ ఏమీ కాకపోవడంతో ప్రాణాపాయం నుండి తృటిలో తప్పించుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# తరాలు మారిన మరుపురాని

# మహానేత వైఎస్ఆర్



ప్రజా సీమ ప్రత్యేక కదనం - కోట

ఒకే ఒక వ్యక్తి, పరిపాలన చేసింది కేవలం ఐదు సంవత్సరాల మూడు నెలల కాలం మాత్రమే. తెలుగు రాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడితే ఇద్దరే ఇద్దరు గుర్తుకు వస్తారు. పేదవాడి కడుపు నిండాలని ఒకరు. పేదవాడు పదికాలల పాటు ఆరోగ్యంగా జీవనం సాగించాలని మరొకరు. తెలుగు వారి ఆత్మగౌరవం అంటూ ఒకరు, తెలుగు వాడి సత్తా అంటూ మరొకరు. మూడక్షరాల పేరు, మూడు తరాల తర్వాత కూడా చెప్పుకునే చిరస్మరనీయమైంది. పేరుకు ఎంత పెద్ద డాక్టరైనా, తిరుగులేని సీఎం అయినా.. పేద వారికి మాత్రం తమ ఇంటి బిడ్డే. ప్రతి ఇంటికి వైఎస్ఆరే. డాక్టర్ యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి. ఈ ఒక్క పేరు దేశ రాజకీయాల్లో తెలుగుతనం అంటే ఏంటో చూపించింది. కొందరికి మాత్రమే అందే కార్పొరేట్ వైద్యాన్ని..అందరికి అందించింది. పట్టుమని పదో తరగతి దాటి చదవలేని వారికి డిగ్రీ పట్టాలందించింది. వ్యవసాయం దండుగా అన్న వారిని ఢీ కొట్టి వ్యవసాయాన్ని పండుగ చేసింది. జలయజ్ఞంతో జవసత్వాలు అందించింది. పేద వాడికి రూ.2కే కిలో బియ్యంతో కడుపు నింపింది. కుయ్.. కుయ్.. కుయ్.. అంటూ పరుగులు పెట్టె అంబులెన్స్ ను మన చెంతకు తెచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్ని వైఎస్ఆర్ ను మనిషి నుంచి మహానేతను చేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత సీఎం డా.వైఎయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రజా బంధం స్పెషల్ స్టోరి. అది 1949 జూలై 8. కడప జిల్లా జమ్మలమడుగులోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ మిషన్ ఆసుపత్రిలో జయమ్మ, రాజారెడ్డి దంపతులకు పుట్టిన మగబిడ్డ. వారు కూడా ఊహించి ఉండరు, ఈ బిడ్డ ప్రతి ఇంటికి పెద్దకొడుకు అవుతాడని కలలో కూడా కలగని ఉండరు..కట్టె కాలే వరకు కర్షకుల కోసం పరితపిస్తాడని ఫ్యాక్షన్ ఫ్యామిలీలో పుట్టిన వ్యక్తి..ప్రేమకు ప్రతి రూపంలా మారతాడని కన్నెర్ర చెస్తే కడప రాజకీయం గడగడ వణికాల్సిందిపోయి..కడప గడపలో కరుణ చూపించాడు. రాష్ట్రానికి నవ్వుల వరాన్ని అందించాడు. పెద్దాయన అనే పేరు వారసత్వంగా వస్తుంది అందరికి. కానీ..కొందరికి మాత్రం పెద్దాయన అనే పేరు ప్రజల గుండె చప్పుడు నుంచి వస్తుంది.

## 1978 ఎన్నికలు.. తొలిసారి ఘన విజయం.

ఆ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ కూడా ఊహించి ఉండదు. ఒక సాధారణ ఎమ్మెల్యేగా సభలో అడుగుపెట్టి..కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలను ఎదిరించి.. ముఖ్యమంత్రి పీఠాన్ని తన కాళ్ల వద్దకు తెచ్చుకుని..ప్రజారంజక పాలనను అందిస్తాడని. నాలుగు సార్లు ఎంపీగా, ఆరు సార్లు ఎమ్మెల్యేగా, పీసీసీ చీఫ్‌గా, ప్రతిపక్ష నేతగా, ముఖ్యమంత్రిగా.. ఈ ప్రయాణం ప్రతి అడుగులో తాను ఎదుగుతూ..తనని నమ్ముకున్న వాళ్లను తనతో పాటే ఎదిగేలా చేస్తే..రాష్ట్ర రాజకీయాల్లోకి యువ రక్తాన్ని ఎక్కించి పొలిటికల్ హిస్టరీనే ఛేంజ్ చేసిన గేమ్ ఛేంజర్ వైయస్ఆర్. ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో వైఎస్ఆర్ స్నేహం అనిర్వచనీయం. ఇద్దరూ కూడా కాంగ్రెస్ పార్టీలో కలిసి పని చేసిన వారే. వైఎస్ఆర్ స్నేహం చేస్తే ఎలా ఉంటుందో, రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో, బాగా తెలిసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు. టీడీపీ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణం.. 2003లో మండు వేసవిలో సుమారు 1,467 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టిన వైయస్.. కాంగ్రెస్ పార్టీ తన జీవితంలో ఎన్నడూ ఊహించని ఘన విజయాన్ని అందుకుంది. సీఎం అభ్యర్థి ఎవరైనా సరే..నేను ఇస్తున్న మాట ప్రకారం వారు సంతకాలు పెడతారు అనే ధైర్యం.. సోనియా గాంధీని సైతం షాక్ కు గురి చేసిందంటే వైఎస్ హవా.. కాంగ్రెస్లో ఎలా సాగిందో అర్ధం చేసుకోవచ్చు. 2004లో రైతులకు ఉచిత విద్యుత్ అందించే ఫైలు పై తొలి సంతకంతో రాష్ట్రంలో రాజన్న పాలన ప్రారంభమైంది. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు లాంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలతో పరిపాలనలో చెరగని ముద్ర వేశారు.

## ఇక 2009 ఎన్నికలు..

ఎదురుగా మహా కూటమి. కొత్త పార్టీతో మెగా ఎంట్రీ. సీనియర్ ఎన్టీఆర్ లాంటి సినీ గ్లామర్ ను ఆదరించిన తెలుగు ప్రజలు.. మరో సారి సినీ వారికి అవకాశం ఇస్తారా..లేదా వంశ కూటమికి మద్దతుగా నిలుస్తారా అనే ఉత్కంఠ. కానీ వైఎస్ఆర్ ఏమాత్రం టెన్షన్ పడలేదు. ఒక వైపు తన రాజకీయ వారసత్వాన్ని రాష్ట్రానికి పరిచయం చేస్తూనే.. హోరా హోరీ ప్రచారానికి తెరలేపిన జూనియర్ ఎన్టీఆర్, చిరంజీవి, పవన్ కళ్యాణ్ లాంటి సినీ గ్లామర్ ను..చంద్రబాబు, కేసీఆర్ లాంటి రాజకీయ ఉద్దండులను చూసి ఏ మాత్రం కూడా బెదరలేదు. తన చిరు నవ్వుతో రాజకీయ ప్రత్యర్థుల పతనాన్ని శాసించారు. తిరిగి రెండో సారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ రోజు జగన్ కు ఉన్నంత మాస్ ఫాలోయింగ్ ఆ రోజు వైఎస్ఆర్ కు లేదు..కానీ ఆయన టార్గెట్ చేస్తే మాస్ అయినా క్లాస్ అయినా..పార్టీ కార్యకర్త అయినా..న్యూట్రల్ ఓటర్ అయినా వైఎస్ఆర్ మైండ్ గేమ్లో మద్దతు తెలపాల్సిందే. వైఎస్ఆర్ నేటిని మనతోనే ఉండి ఉంటే ఈ రోజు ఇలా ఉండేది కాదని తెలుగు రాష్ట్రాల్లో సీఎంల దగ్గర నుంచి ప్రతి పేద గడప వరకు కూడా అనుకోని రోజు లేదు అంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. ఆయన అకాల మరణం..ఎవరు జీర్ణించుకోలేని ఒక సత్యం. మనిషి లేకపోయినా ఆయన మాటుంది. నమస్తే అక్కా, నమస్తే చెల్లి, నమస్తే తాత, నమస్తే బాపు, నమస్తే.. నమస్తే..నమస్తే.. అనే ఈ ఆత్మీయ పలకరింపు మన చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. వైఎస్ఆర్ అమరుడు, వైఎస్ఆర్ అజేయుడు. ఆయన జయంతి వేళ ఆయనకు నివాళులు అర్పిస్తుంది తెలుగు నేల...



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma